# శామీర్‌పేట ఎంపిడిఓ వాణి గర్దాస్ బదిలీ

**శామీర్‌పేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండల ఎంపిడిఓ వాణి గర్దాస్ బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిడిఓలను పలువురిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు మూడు సంవత్సరాలకు పైబడిగా ఒకే చోట ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వం బదిలీ చేసింది. దీనిలో భాగంగ శామీర్‌పేట ఎంపిడిఓ వాణి గర్దాస్ రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో నూతన ఎంపిడిఓ బదిలీపై విచ్చేయనున్నారు. మంగళవారం శామీర్‌పేట మండలానికి విచ్చేయనున్న నూతన ఎంపిడిఓకు బాధ్యతలు అప్పగించి బదిలీ అయిన ఎంపిడిఓ వాణి గర్దాస్ రిలీవ్ కానున్నట్లు సమాచారం. శామీర్‌పేట ఎంపిడిఓగా వాణి గర్దాస్ సుమారు ఐదేళ్ల పాటు విధులు నిర్వహించి ప్రజాప్రతినిధుల్లో, అధికారుల్లోనూ ఎంపిడిఓ వాణి గర్దాస్ మంచి గుర్తింపును సాధించారు. బదిలీ సందర్భంగ సోమవారం శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు తన ఛాంబర్‌లో బదిలీ అయిన సందర్భంగ కలిశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## 40 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ



**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త:** దాదాపు 40 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గూడలోని 1 వ వార్డుతో పాటు 3,4 వ వార్డుల్లో మొత్తం దాదాపు 40 లక్షల నిధులతో వరదనీటి పైపులైన్ ఏర్పా టు కొరకు, భూగర్భడ్రైనేజీ పైపులైన్ ఏర్పాటుకు వైస్ చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్ మాట్లాడుతూ మున్సి పాల్టిలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ పి. వేమనరెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, చింతల రాజశేఖర్, ఏఈ. నరేశ్ కుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు జి. బాలేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి : జిల్లాల కలెక్టర్లు శశాంక, నారాయణరెడ్డి



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్, అధికారులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి(149)ఫిర్యాదులు అందాయన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ శశాంకతో పాటు అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ...జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంకు ఉదయం 10:30 గంటలకు జిల్లా అదికారులు, మండల అదికారులు, మున్సిపల్ అదికారులందరూ రావాలని తెలిపారు. రైతులు భూ సర్వేల గురించి దరఖాస్తూ చేసేటప్పుడు కలెక్టర్‌కు లేదా అదనపు కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.



సర్వే నంబరు 291లో 33 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో..

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.సోమ వారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 127 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,లింగ్యా నాయక్ ,ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్‌లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఇట్టి దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పెండింగ్‌లో ఉంచరాదని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ...అన్ని గ్రామ పంచాయతీలలో ఎన్ఆర్ఈజీఎస్ సిసి రోడ్డు పనులను వెంటనే గ్రౌండ్ చేయాలన్నారు.నిధులు వృధా కాకుండా అవసరమైన మెటీరియల్ తెప్పించుకొని పనులను ప్రారంభించాలని సూచించారు. ఎక్కువ మంది ఉపాధి హామీ కూలీలను వినియోగించుకుని పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు.వేసవిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా నిర్వహించాలని అన్నారు.సరఫరాలో ఏమైనా సమస్యలు తలెత్తితే ఎప్పటికప్పుడు పరిష్కరించుకొని నిరాటకంగా నీటి సరఫరాను చేయాలన్నారు.ఆదివారం వికారాబాద్‌లో నిర్వహించిన ఓపెన్ కరాటే,కుంగ్ ఫూ ఛాంపియన్‌షిప్ పోటీలలో కుల్కచర్ల మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు పోటీలలో పాల్గొని విజయం సాధించిన వారికి జిల్లా కలెక్టర్ సోమవారం వారికి ప్రశంసిస్తూ మెడల్స్,సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టవద్దు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను పెండింగ్‌లో పెట్టవద్దని, వెంటనే సంబంధిత అధికారులు వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి అధికారులకు సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా వ్యాప్తంగ వివిద ప్రాంతాల నుంచి ప్రజలు కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రజావాణిలో అధికారులకు ధరఖాస్తులను, ఫిర్యాదులను అందజేశారు. ఈ సందర్భంగ జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ప్రజల నుంచి 149ధరఖాస్తులు, ఫిర్యాదులు, వినతులు అందినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే సంబంధిత అధికారులకు పంపటం జరుగుతుందని ఆయా శాఖల అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో పెట్టకుండ పరిష్కరించాలని అధికారులకు సూచించాచు. ధరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆమె అధికారులకు సూచించారు. దీనిలో ఆమెతో పాటు జిల్లా డిఆర్‌డిఓ కె.పద్మజారాణి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు సంబంధించి వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి,పాల్గొన్న డిఆర్‌డిఓ పద్మజారాణి, అధికారులు

### ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

**కీసర,ఫిబ్రవరి12.ప్రభాతవార్త:**

నాగారం మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్డుకు గల సర్వే నంబరు 291లో 33 ఎకరాలవిలువైన ప్రభుత్వ భూమిని కాపాడాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సోమవారం మేడ్చల్ కలెక్టరేట్‌లో ప్రజావాణాలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ సర్వే నంబరు 291లో 33 ఎకరాలు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి, ఎలాంటి ఇంటి నిర్మాణాలు లేకుండా,ఎలాంటి అనుమతులు లేకుండా తప్పుడు పత్రాలను సృష్టించి జిఓ నెంబరు 59 ద్వారా రెగ్యులరైజ్ చేసుకున్నారన్నారు.అట్టి వాటిని పూర్తిగా విచారణ చేపట్టి రద్దు చేయాలని చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి కోరారు.ఇట్టి ప్రభుత్వ భూమిని ప్రభుత్వ భవనాలను నిర్మించుటకు కేటాయించాలని 27.01.2024న మున్సిపల్ సంఘం కౌన్సిల్ తీర్మాణం చేయడం జరిగిందన్నారు.సర్వే నంబరు 291లో ప్రభుత్వ భూమిని జిఓ 59 ద్వారా రెగ్యులరైజ్ చేసుకున్న వాటిని పూర్తిగా విచారణ జరిపి,అట్టి రిజిస్ట్రేషన్‌లను రద్దు చేసి ప్రభుత్వ భవనాల నిర్మాణాములకై కేటాయించుటకు తగు చర్యలు తీసుకోవాలని చైర్మన్ కోరారు.



విజేతలకు మెడల్స్,సరిఫికెట్లను అందజేస్తున్న కలెక్టర్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బ్యాంకర్లు

## అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు అందించాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించాలని, పిఎం విశ్వకర్మ స్కీం ద్వారా చేతివృత్తుల వారికి చేయూత నివ్వాలని బ్యాంకర్లకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని బ్యాంకర్ల, సంబంధిత అధికారులతో డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశంను కలెక్టర్ నిర్వహించారు. దీనిలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో కలిసి సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ స్కీం ద్వారా అంతరించి పోతున్న చేతివృత్తుల వారికి రుణాలు ఇవ్వాలని, మేడ్చల్ జిల్లా ఎక్కువగ పట్టణీకరణ అయినందున విద్యారుణాలు అధికంగ ఇవ్వాలని, యువతకు దోహదపడుతుందన్నారు. లక్ష్యాలకు అనుగుణంగ బ్యాంకర్లు అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించాలన్నారు. 18రకాల చేతివృత్తుల వారికి పిఎం విశ్వకర్మ స్కీం ద్వార హస్తకళలకు చేయూత నివ్వాలన్నారు. ఈ స్కీంద్వారా ధరఖాస్తులు చేసుకునే లబ్దిదారులు ఆధార్,రేషన్ కార్డులు జతచేసి గ్రామ పంచాయతీల్లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ధరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపుకార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు కారునడ పొందిన వారికి అవసరమైన ఉపకరణాలు పిఎం విశ్వకర్మ స్కీం ద్వారా మొదటి విడతగ 50వేల రూపాయలు అం దజేస్తారని ఆ తరువాత అవసరమైన మేరకు లక్ష నుంచి 2లక్షల వరకు రుణం ఇవ్వటం జరుగుతుందన్నారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి వార్షిక లక్ష్యం రూ.18,370కోట్లు కాగా, రూ.44,287కోట్లు మంజూరు చేసి 241శాతంతో లక్ష్యాన్ని అధిగమించారని ఆయన అన్నారు. లక్ష్య సాధనలో వెనకబడి ఉన్న బ్యాంకర్లు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. పట్టణ ప్రాంతంగ ఉన్న మేడ్చల్ జిల్లాలో యువతకు ఉన్నత విద్య కోసం ఎక్కువ శాతం రుణాలు అందించటం ద్వారా యువతలో ఉన్నత విద్యా ప్రమాణాలను పొంది వారి బంగారు భవిషత్‌కు మైలురాయి అవుతుందన్నారు. రైతులకు పంటరుణాలు, టర్మ్‌లోన్స్, వ్యవసాయ అనుబంధ రుణాలు విరివిగా అందించాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ, పరిశ్రమలు, డిఆర్‌డిఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల, స్థాపన, చిన్న,మధ్య తరహా విద్య, గృహ నిర్మాణం, ఇతర ప్రాధాన్యత గల రంగాలకు అర్హులైన పేద లబ్దిదారులకు మంజూరు చేయాలని కోరారు. చిరువ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవటానికి అవగాహన కల్గిస్తూ విరివిగా రుణాలు అందించాలని కోరారు. ప్రభుత్వ శాఖ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణీత గడువులోగా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకులో ధరఖాస్తులు పెండింగ్‌లో లేకుండ చూడాలన్నారు. తిరస్కరణకు గురైన వాటిని పరిశీలించి తగు రీతిలో బ్యాంకులు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి నెలకు లేదా రెండు నెలలకోసాని తప్పనిసరిగ లబ్దిదారులతో సమావేశం కావాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల రుణాలను సకాలంలో చెల్లించే విధంగ బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వన్‌టైం సెటిల్‌మెంట్ పై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించాలని బ్యాంకర్లకు కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఈ సమావేశంలో కెనరా బ్యాంకు డిజిఎం సంజయ్‌కుమార్, లీడ్‌బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌లు, ఆర్‌బిఐ ఎల్‌డిఓ గోమతి, నాబార్డ్ అధికారి రమేశ్, జిఎం డిఐసి రవీందర్, జిల్లా ఎఓ మేరిరేఖ, జిల్లా హెచ్‌ఓ, ఆయా బ్యాంకుల మేనేజర్లు, డిఆర్‌డిఓ పద్మజారాణి, మెప్మా,ఎస్సీ కార్పోరేషన్, డిఐసి, కెవిఐసి, ఆర్‌బిఐ, నాబార్డుతో పాటు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కార్మిక సమ్మెన గ్రామీణ బంద్‌ను జయప్రదం చేద్దాం



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

**కొత్తూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**

దేశంలో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చి పదేళుల గడుస్తున్నా సంవత్సరానికి రెండు లక్షల కోట్ల ఉద్యోగాలు ఇస్తానని గద్దెనెక్కిన బీజేపీ ప్రభుత వ్వం ఇప్పటికి హామీ నీటి మీద బుడగలాగా ఉందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బీసా సాయిబాబా టీఎస్టీయూసీ మండల అధ్యక్షులు యాదగిరి చారి, టీడీపీ సీనియర్ నేత గణేష్‌గౌడ్ విమర్శించారు. ముచ్చటగా మళ్లి 3వ సారి అధికారంలోకి రావడం కోసమే ప్రజల దృష్టిని మళ్లించడానికి బీజేపీ ప్రభుత్వం యోచిస్తుందని ఎద్దేవా చేశారు. ఈనెల 16న ఫిబ్రవరి జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ టీఎస్‌టీయుసీ పిలుపునిచ్చారు. దేశంలో అన్ని కార్మిక సంఘాలు ఈ బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్టీయూసీ కొత్తూర్ మండల అధ్యక్షులు యాదగిరిచారి, టీడీపీ మండల ప్రెసిడెంట్ గణేష్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## 14న కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు : కలెక్టర్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ఈ నెల 14న హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపు పత్రాలను అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలినారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఎల్బీ స్టేడియం తీసుకువెళ్లే ఏర్పాట్లపై సంబంధిత అదికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లాలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌కు సంబంధించిన 883 మందికి, రాచకొండ పోలీస్ కమీషనరేట్‌కు సంబంధించిన 506 మందికి నియామకపు పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. 14వ తేదీన సైబరాబాద్ పోలీస్ కమీషరేట్‌కు సంబంధించిన గచ్చిబౌలిలోని పోలీస్ ఫరేడ్ గ్రౌండ్‌కు, రాచకొండ పోలీస్ కమీషనరేట్‌కు సంబంధించి అంబర్‌పేట పోలీస్ ఫరేడ్ గ్రౌండ్‌కు ఉదయం 8 గంటలకు హాజరు కావాల్సిందిగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలపాలని సంబంధిత అధికారులకు ఆదేశిం చారు. జిల్లా అదికారుల పర్యవేక్షణలో ఆర్టీసి బస్సుల్లో వారిని ఎల్‌బీస్టేడియంకు తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. ప్రతి బస్సులో ఒక లైజన్ అధికారి, ఒక కానిస్టేబుల్ ఉంటారని తెలిపారు. సైబరాబాద్‌కు 19 బస్సులు, రాచకొండకు 11 బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంబంధిత అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఈ కార్యక్రమం సజావుగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, రాచకొండ , సైబరాబాద్ పోలీస్ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు సుశీందర్‌రావు, సోషల్ వెల్ఫేర్ అదికారి రామారావ్,గిరిజన సంక్షేమం అధికారి రామేశ్వరి దేవి, మైనార్టీ సంక్షేమ అధికారి నవీన్‌రెడ్డి, స్థానిక రవాణశాఖ అధికారి రఘునందన్‌గౌడ్ పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న పలువురు అరెస్ట్

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం సిఐ

**చేవెళ్ల ఫిబ్రవరి 12,ప్రభాతవార్త** గంజాయి విక్రయిస్తున్న పలువురుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం చేవెళ్ల పోలీస్ స్టేషన్‌లో పాత్రికేయుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగ్ అడిషన్ డిసిపి రెష్మి పెరుమాళ్, చేవెళ్ల ఎసిపి ప్రశాంత్‌రెడ్డిల అదేశాలతో చెవెళ్ల మండల కేంద్రంలోని శంకర్‌పల్లి చౌరస్తాలో ఈ నెల 11వ తేదిన సాయంత్రం 4 గంటలకు సుమారు 16 లక్షలు విలువ చేసే 64 కెజిల గంజాయిని విక్రయించేందుకు తరలిస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని తెలిపారు. ఒడిశా నుండి తెలంగాణ మిదుగా మహారాష్ట్రకు తరలిస్తుండగా విశ్వసనీయా సమాచారంతో ఎస్ఓటి పోలీసులతో కలిసి గంజాయి తరలిస్తున్న ముఠాను అరెస్ట్ చేశామన్నారు.మహారాష్ట్రలోని గ్వాలీయా హనుమాన్‌నగర్‌కు చేందిన చిత్ర కౌలాస్ మోహితి,రాంనగర్‌కు చేందిన నౌనాథ్ గణపతి చౌహన్,జాంబ గ్రామానికి చేందిన మాధన్ చాలసాహెబ్ బయస్, అంబటకలికి చేందిన రాజేష్ సుభాష్ మోహితే, బహరాంపూర్‌కు చేందిన లాము పలారి, జాం గ్రామానికి చేందిన రెఖా, శానివార్‌కు చేందిన మనోజ్ శిన్గ్వలు అక్రమ మార్గంలో 64 కెజీల గంజాయిని తరలిస్తుండగా పట్టుకుని గంజాయిని స్వాదీనం చేసుకుని సీజ్ చేశామన్నారు.గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, మరో నలుగురు వక్తులు పరారయ్యరని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. పాత్రికేయుల సమావేవంలో ఎస్ఐ బ్రహ్మం, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్ నరేష్, హోంగార్డు నాగిరెడ్డిలు పాల్గోన్నారు.



గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన చేవెళ్ల సిఐ లక్ష్మారెడ్డి

## పార్కింగ్ చేసిన బైక్ చోరీ

**ఆదిభట్ల ఫిబ్రవరి12,ప్రభాతవార్త :** పార్కింగ్ చేసిన బైకును దొంగలించిన సంఘ టన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం...మధుకర్ గౌడ్ అనే వ్యక్తి తుర్కయంజాల్ మున్సి పాలిటీలోని మన్నెగూడ వద్ద దుకాణం ఎదుట బైక్‌ను పార్కింగ్ చేసి తిరిగి వచ్చి చూసేసరిగి బైక్ లేకపోవడంతో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించారని గుర్తించి ఎంతో వేతికిన దొరకపోవడంతో బాధితులు ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుల చేస్తున్నారు.

## విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి : కలెక్టర్



రైటప్: గురుకుల పాఠశాల సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పచ్చకామెర్లతో అస్వస్థకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి త్వరితగతిన కొలుకునేందుకు సత్వర సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వైద్యాధికారులకు ఆదేశించారు.సోమవారం కొత్తగడిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో పచ్చకామెర్ల మూలంగా అస్వస్థకు గురైన విద్యార్థీనీల ఆరోగ్య పరిస్థితులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిల్లో మనోధైర్యాన్ని కలిపిస్తూ, ఆహారంలో మార్పులు చేస్తూ శక్తివంతమైన ఆహారాన్ని, పండ్లు,అందిస్తూ ,విద్యార్థీనీలకు సరైన సంరక్షణలో వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు.విద్యార్థినిల ఆరోగ్య మెరుగుకు ఎంత ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వైద్య అధికారులు ,సిబ్బంది అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశ్రమ పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు పారిశుధ్యని పాటించాలని కలెక్టర్ సూచించారు. వంట గదిలో పనిచేసే సిబ్బంది కూడా పరిశుభ్రంగా వుంటూ వంటకాలను సిద్ధం చేయాలని తెలిపారు. తాగునీటికి సంబంధించి అదేవిధంగా పాఠశాల మరమ్మత్తులు, లీకేజీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్‌కు సూచించారు.కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో బాగంగా నీటి సంపును ,భోజన శాల,వంటి గది ,స్టోర్ ను పరిశీలించి ఆహారపు పదార్థాల నిలువల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్‌తో పాటు డిఎస్సీడబ్ల్యూ మల్లేశం,డిసిహెచ్‌ఎస్ డాక్టర్ ప్రదీప్ కుమార్,డిప్యూటీ డిఎంహెచ్‌ఓ జీవరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



వంటగదిని పరిశీస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

## ఉత్తమ అవార్డు గ్రహీత ఎంపిడిఓకు సన్మానం

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండల కార్యాలయంలో డి వార్మింగ్ కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) వెంకయ్య అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల్లోని విద్యార్థులకు డి వార్మింగ్ మందుల గురించి డాక్టర్ రేవతి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, మహాలింగాపురం ప్రధానోపాధ్యాయులు నరహరి, కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండలంలో ఉన్న వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధి అధికారి వెంకయ్య జనవరి 26న కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా అవార్డును అందుకున్నందుకుగాను శంకర్‌పల్లి మండల ఉపాధ్యాయులు సోమవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహరాజ్ పేట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు తాహేర్, కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, జన్వాడ ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యా యుడు దేవేందర్‌రెడ్డి, బుల్కాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజారెడ్డి, మోకిల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మజ, ఎంపి యుపిఎస్ ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నౌషీన్ సుల్తానా, కొండకల్ తాండ ఉపాధ్యాయులు మరుపల్లి అశోక్, బాలమణి, ప్రణీత, విజయలత, రాజేశ్వరి, ఆరిఫ్ పాషా, రమేష్, జంగయ్య పాల్గొని ఎంపిడివోను పూలమాలలతో ముంచెత్తి, శాలువాతో సన్మానం చేశారు.

## ఇక నంచి పరిగి వేంకటేశ్వర స్వామి అందరివాడు

### రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖఅసిస్టెంట్ కమిషనర్ శేఖర్



వివరాలు వెల్లడించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖఅసిస్టెంట్ కమిషనర్ శేఖర్, పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**పరిగి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** పరిగి వేంకటేశ్వర స్వామి దేవాలయం ఇక అందరిదని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖఅసిస్టెంట్ కమిషనర్ శేఖర్ అన్నారు. సోమవారం పరిగి పట్టణ కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి దేవాలయం రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగే ప్రతి కార్యక్రమ దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. ఇక నుంచి దేవాదాయశాఖ ఆధ్వర్యంలోనే నిర్వహించబడుతాయన్నారు. భక్తులు సమర్పించుకునే ప్రతి రూపాయికి లెక్క ఉంటుందన్నారు.దేవాలయ ప్రాంగణాన్ని షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించి షాపులలో రెంట్‌కు ఉన్న వ్యాపారస్తులు షాపు డబ్బులు ఎవరికి ఎన్ని ఇస్తున్నారని అడుగగా ఒక్కో వ్యాపారి ఒక్కో రకంగా సమాధనం చెప్పడంతో దేవాదాయశాఖ అధికారులు ఆశ్చర్యపోయారు. షాపులు తీసుకుని వారు వ్యాపారస్తులకు 5 నుంచి 8 వేలవరకు షెటర్లు రెంట్‌కు ఇస్తూ దేవాలయం డబ్బులను వారు కొల్లగొట్టినట్లు స్పష్టమైంది. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్ ఎస్సై సంతోష్ శ్రీశైలం దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ మధుబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు కృష్ణ, మండల అధ్యక్షులు పరుశురాంరెడ్డి అశోక్ రెడ్డి, రామకృష్ణ ఆనందం తాపుర్య నాయక్ జగన్మోహన్ పాల్గొన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన ఎంపిపి విజయలక్ష్మి



సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎపిపి విజయలక్ష్మి

**ధారూర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ గ్రామంలో సోమవారం సిసిరోడ్డు పనులను ఎంపిపి విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికిరూ.10లక్షలు ప్రభుత్వం సిసి రోడ్లకు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ హనుమంత్‌రెడ్డి వైస్ ఎంపిపి విజయ్‌కుమార్ ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు బస్సప్ప ఎంపిడివో చెన్నారెడ్డి, ఎంపివో షఫీ ఉల్లాఖాన్ గ్రామకమిటీ అధ్యక్షుడు విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఓపెన్ కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్‌లో ప్రసన్నవాణికి బంగారు పతకం

**మొయినాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** వికారాబాద్‌లో నిర్వహించిన నేషనల్ ఒపెన్ కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ మాస్టర్ జపాన్ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఇండియా వారి ఆధ్వర్యం లో కుంగ్‌ఫూ కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వికారాబాద్ రంగారెడ్డి జిల్లాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రసన్న వాణి పాల్గొని పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పోటీలకు వచ్చిన చైర్మన్ షైహన్ వైస్ ప్రెసిడెంట్ షిహాన్ యుయం ప్రియదర్శిని బోర్న మెంట్ జనరల్ సెక్రటరీ క్యోషి డా డి విజయ్ మరియు డైరెక్టర్ ఖ్యోషి మహమ్మద్ ఖాజా పాష గారి చేతులమీదుగా ప్రథమ స్థానంలో నిలిచిన ప్రసన్న వాణికి మెరిట్ సర్టిఫికెట్ మరియు బంగారు పతకంను అందజేయడం జరిగింది. పశ్చిమ ప్రాంతీయ సమన్వయ అదికారి శారదావెంకటేశ్ చేవెళ్ల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి ఉపాధ్యాయ అధ్యాపక బృందం ప్రసన్నవాణిని అభినందించారు.

## విధి నిర్వహణలో బదిలీలు సాధారణం

### మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి

**కడ్తాల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** విధి నిర్వహణలో బదిలీలు సాధారణమని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం కడ్తాల్ మండల ఎంపిడిఓ రామకృష్ణ బదిలీపై వెళ్తున్నందున మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. సర్పంచ్ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా కడ్తాల్ ఎంపిడిఓగా మండల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. మండలంలో మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకం, ఇంకుడు గుంతల నిర్మాణం, ఫార్మ్ పాండ్, ఆవుల షెడ్ల నిర్మాణాలు, పల్లె ప్రగతి కార్యక్రమాలలో ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ అభివృద్ధిలో భాగస్వాములుగా నిలిచా రని తెలిపారు. ఎంపిడిఓను శాలువాతో సత్కరించి అభినందించారు.



## శేరిగూడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎమర్జింగ్ ప్రోగ్రాం విజయంతం

శేరిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రూబారూ ఆధ్వర్యంలో ఎమర్జింగ్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా సోషల్ యాక్షన్ ప్రాజెక్ట్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఫెలిటేటర్స్ ఆశ్వంత్ మైత్రి 16 సెషన్స్ జరిపారు. ఇందులో విద్యార్థులు కౌమరా దశలో శరీరక, మానసిక మార్పుల గురించి వారికి ఉన్న హక్కుల గురించి ఇంకా రూతుస్రవం గురించి తెలియజేశారు. వారికీ షిఫ్ స్కిల్స్‌పైన అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా హెడ్ మాస్టర్ రాములు, లింగమూర్తి రుబారూ వ్యక్తి రిషి, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ఎమర్జింగ్ లీడర్స్ ప్రోగ్రాం పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు

# మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో భారతరాష్ట్ర సమితి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం




సర్పంచులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త**

కల్వకుర్తి నియోజకవర్గం సికెఆర్ గార్డెన్‌లో మాజీ ఎమ్మెల్యే అధ్యక్షతన నిర్వహించిన భారత రాష్ట్ర సమితి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం విజయంతంగా జరిగింది. పార్టీకోసం కష్టపడ్డ కార్యకర్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా తీర్చిద్దిన మాజీ సిఎం కేసిఆర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏదీ ఏమైన ప్రజల మార్పు కోరుకున్నారు. కాబట్టి మన పార్టీ ఓటమిచెందడం జరిగింది.ముఖ్య నాయకులు కార్యకర్తలకు అండ్డగా ఉంది వారిని ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గుర్వల బాలరాజు, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్లకుర్తి మునిసిపాల్ చైర్మన్ ఎడ్మ సత్యం పాల్గొన్నారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి రావడం జరిగిందని తొందర్లోనే ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్న తీరు చూస్తూంటే తెలంగాణ ప్రజలు తొందరలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొలుస్తారు. జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడ్డ కార్యకర్తల సమస్యలన్నింటికి పార్టీ అండగా ఉంటుంది. రాబోయె పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరిని అభ్యర్థిగా నిర్ణయించినా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. రేపు జరగబోయే నల్లగొండలో కేసిఆర్ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు కార్య కర్తలు నాయకులు భారీగా రావాలని పిలునిచ్చారు. అనంతరం నియోజకవర్గం లోని బిఆర్ఎస్ సర్పం చులందరిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి మనోహర బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ముజ్జిబుర్ రెహమాన్ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయగౌడ్ అన్ని మండలాలల పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల సర్పంచులు విజయ్‌రెడ్డి వెంకటయ్య ఈశ్వర్ నాయక్ రమేష్ నాయకులు వెంకటయ్య జంగయ్య సాయి శ్రీశైలం పాల్గొన్నారు.

## సీసీరోడ్ల నిర్మాణానికి రూ. 65లక్షలు మంజూరు

**ఆమనగల్లు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం 2023-24 ఆర్థిక సంవత్సరం పిఐయు, పీఆర్ డివిజన్‌లలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సీసీ రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజురయ్యాయి. ఆమనగల్లు మండలం రూ. 65లక్షలు, మాడ్గుల రూ. 2.60కోట్లు, కడ్తాల రూ. 2.20కోట్లు, తలకొండపల్లి రూ. 2.85 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఒక్కో రోడ్డు నిర్మాణానికి గాను రూ. 5లక్షల చొప్పున మొత్తం 166 రోడ్ల నిర్మాణానికి రూ. 8.30కోట్లు నిధులు మంజూరయ్యాయి.

**-ఆమనగల్లు మండలం రూ. 65లక్షలు....**

మండల పరిధిలోని ఆకుతోటపల్లికి రూ.5లక్షలు, చింతలపల్లికి రూ. 5లక్షలు, మేడిగడ్డకు రూ. 10లక్షలు, సీతారాంనగర్ తండాకు రూ. 5లక్షలు, రాంనుంతల రూ. 5లక్షలు, శెట్టిపల్లికి రూ.15లక్షలు, పొలెపల్లి రూ. 10లక్షలు, సింగంపల్లి రూ. 5లక్షలు, చెన్నంపల్లి రూ. 5లక్షల చొప్పున మంజూరయ్యాయి.

**మాడ్గుల మండలం రూ. 2.60కోట్లు....**

కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలంలో సీసీ రహదారుల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరయ్యాయి. 52 రోడ్లకు గాను రూ. 2.60కోట్లు మంజూరయ్యాయి. మండల పరిధిలోని అందుగుల రూ.10లక్షలు, అన్నెబోయినపల్లి రూ. 5లక్షలు, అంతంపేట రూ.5లక్షలు, అప్పరెడ్డిపల్లి రూ. 10లక్షలు, ఆర్కపల్లి రూ. 10లక్షలు, అవురుపల్లి రూ. 10లక్షలు, బ్రాహ్మణపల్లి రూ. 10లక్షలు, దొడ్లపహాడ్ రూ. 5లక్షలు, ఫిరోజ్‌నగర్ రూ. 5లక్షలు, గిరికొత్తపల్లి రూ. 10లక్షలు, గుడితండా రూ. 5లక్షలు, ఇర్విన్ రూ. 20లక్షలు, రెడ్డిపురం రూ. 5లక్షలు, దిల్వార్‌ఖాన్‌పల్లి రూ. 5లక్షలు, గాంగ్యతండా రూ. 5లక్షలు, జయరాంతండా రూ. 5లక్షలు, కలకొండ రూ. 10లక్షలు, కాశీగూడెం రూ.5లక్షలు, కొర్రతండా రూ.5లక్షలు, కొత్తబ్రహ్మణపల్లి రూ. 5లక్షలు, క్యాభ తండా రూ. 10లక్షలు, కొల్కులపల్లి రూ. 10లక్షలు, మాడ్గుల రూ. 15లక్షలు, పెద్దమాడ్గుల రూ. 5లక్షలు, నాగిళ్ళ రూ. 5లక్షలు, నల్లచెరువు రూ. 5లక్షలు, నల్లవారిపల్లి రూ. 5లక్షలు, నర్సాయిపల్లి రూ. 10లక్షలు, నర్సంపల్లి రూ. 5లక్షలు, పకీరతండా రూ. 10లక్షలు, పలుగుతండా రూ. 5 లక్షలు, రాందుగ్యాల్ రూ. 5లక్షలు, సంద్రాలగడ్డ తాండ రూ. 10లక్షలు, సుద్దపల్లి రూ. 5లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి.

**కడ్తాల్ మండలం రూ. 2.20కోట్లు...**

హన్మాస్‌పల్లి రూ. 10లక్షలు, రేకులకుంటతండా రూ. 5లక్షలు, చెల్లంపల్లి రూ. 10లక్షలు, చరికొండ రూ. 15లక్షలు, ఎక్వాయిపల్లి రూ. 15లక్షలు, గడ్డమీదితండా రూ. 5లక్షలు, గోవిందాయిపల్లి రూ. 5లక్షలు, గానుగుమార్ల తండా రూ. 10లక్షలు, కడ్తాల రూ.15లక్షలు, కర్కల్‌పహాడ్ రూ. 5లక్షలు, కొండ్రిగానిబోడు తండా రూ. 10లక్షలు, మైసిగండి రూ. 10లక్షలు, మక్తమాధారం రూ. 10లక్షలు, మద్రిపల్లి రూ. 5లక్షలు, ముద్విన్ రూ. 15లక్షలు, నార్లకుంటతండా రూ. 5లక్షలు, న్యామతపూర్ రూ. 10లక్షలు, పల్లెచెలుకతండా రూ. 5లక్షలు, పెద్దవేములబావి తండా రూ. 5లక్షలు, రావిచేడు రూ. 15లక్షలు, రేఖ్యతండా రూ. 10లక్షలు, సలార్‌పూర్ రూ. 10లక్షలు, వాసుదేవ్‌పూర్ రూ. 5లక్షలు చొప్పున మంజూరయ్యాయి.

**తలకొండపల్లి మండలం రూ. 2.85కోట్లు...**

తలకొండపల్లి రూ.10లక్షలు, తుమ్మలకుంటతండా రూ. 10లక్షలు, పడకల్ రూ. 15లక్షలు, దేవుని పడకల్ రూ. 10లక్షలు, పెద్దూర్ తండా రూ.5లక్షలు, వెంకటాపూర్ తండా రూ. 10లక్షలు, వెల్జాల్ రూ. 20లక్షలు, మాదాయిపల్లి రూ. 5లక్షలు, గట్టిప్పలపల్లి రూ. 10లక్షలు, వీరన్నపల్లి రూ. 5లక్షలు, చుక్కాపూర్ రూ. 15లక్షలు, పడమటి తండా రూ. 10లక్షలు, ఖానాపూర్ రూ. 10లక్షలు, వెంకట్రావ్‌పేట్ రూ. 10లక్షలు, బల్సులపల్లి తండా రూ. 10లక్షలు, గడ్డమీదితండా రూ. 10లక్షలు, చంద్రధన రూ. 5లక్షలు, పూల్‌సింగ్‌తండా రూ. 10లక్షలు, లింగరావుపల్లి రూ. 20లక్షలు, అంతారం రూ. 5లక్షలు, మెదక్‌పల్లి రూ. 5లక్షలు, జంగారెడ్డిపల్లి రూ. 10లక్షలు, చీపునుంతల రూ. 10లక్షలు, చౌదర్‌పల్లి రూ. 10లక్షలు, జూలపల్లి రూ. 15లక్షలు, వెంకటాపూర్ రూ. 15లక్షలు, రాంపూర్ రూ. 10లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి.

## భక్తిశ్రద్ధలతో మార్కేండేయ మహర్షి జయంతి



డోలారోహణం నిర్వహిస్తున్న భక్తులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో సోమవారం స్థానిక పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కేండేయ మహర్షి జయంతి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. పట్టణంలోని మార్కేండేయ దేవాలయంలో వేడుకలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వేడుకలకు హాజరైనారు. భక్తమార్కేండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. డోలారోహణం, గీతాలు, భజనలు వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివస్వాములు పెద్ద సంఖ్యలో హాజరై భజనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, అప్పంశ్రీను, గాజుల శ్రీను, పాలాది శ్రీను, ఎంగలి ప్రసాద్, చెరుకు రవి, మామిడిశెట్టి రవి, ఎంగలి యాదగిరి, మసున మురళీధర్, చంద్రమౌళి, అప్పం అలివేలు, అప్పం శ్రీలత, చెరుకు విజయ తదితరులు ఉన్నారు.



పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## తల్లిదండ్రులను మించిన దైవంలేదు

**షాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** తల్లిదండ్రులను మించిన దైవంలేదని సంత్ ఆశారాం బాపూజీ ఆశ్రమ నిర్వాహకులు డాక్టర్ అమర్‌నాథ్, పరమేశ్వర్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో సంత్ ఆశారాం బాపూజీ ఆశ్రమం ఆధ్వర్యంలో తల్లిదండ్రుల పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈసందర భంగా వారు మాట్లాడుతూ.... పిల్లలు తమ తల్లిదండ్రులను గౌరవించాలని, వృద్ధాప్యంలో వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రుల గొప్పతనాన్ని విద్యార్థి దశ నుంచే వివరించాలన్నారు. యువత పెడదారి పట్టకుండా గత 18సంవత్సరాలుగా తల్లిదండ్రులకు పూజా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతీయ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు శ్రీరాములు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వాచ్‌మెన్ హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

**శంషాబాద్ ఫిబ్రవరి12,ప్రభాతవార్త :** శంషాబాద్ ఆర్‌జిఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని గగన్‌పహాడ్‌లోని పరిశ్రమ వాచ్‌మెన్ దారుణ హత్యకు గురైన సంఘటనలో నిందితులైన ముగ్గురి వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసిన రిమాండ్‌కు పంపించారు.శంషాబాద్ ఆర్‌జీఐఏ ఇన్స్‌పెక్టర్ బాలరాజ్ తెలిపిన వివరాల ప్రకారం...నేపాల్ రాష్ట్రానికి చెందిన విజయ్ బహదూర్ పార్కి(52)ని కత్తితో పొడిచి హత్య చేసిన కేసులో ప్రధాన నిందితులైన బీహార్ రాష్ట్రానికి చెందిన చోటు కుమార్ రే.నిత్యానంద్ రే.గోల్ కుమార్ మిశ్రా అనే నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.చిన్న విషయమై వీరి మధ్యన మాట మాట పెరగడంతో విజయ్ బహదూర్‌ను కత్తితో పొడిచి చంపిన విషయం తెలిసిందే.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర చాలా కీలకం

### మల్లారెడ్డిగూడ గ్రామ మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి

**చేవెళ్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర చాలా కీలకమని మల్లారెడ్డిగూడ గ్రామ సర్పంచ్ మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని మల్లారెడ్డిగూ సర్పంచ్‌గా పని చేసి పదవికాలం ముగిసిన సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ మల్గారి మోహన్‌రెడ్డిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. మల్లారెడ్డిగూడ గ్రామం అభివృద్ధి కోసం మండలంలోనే అత్యధికంగా నిధులు రూ.కోటి20లక్షలు తెచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. గ్రామంలో నూతనంగా గ్రామ పంచాయతీ భవనం, అంగన్‌వాడీ భవనం,డ్వాక్రా భవనం నిర్మాణంతో పాటు సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. మల్లారెడ్డిగూడ గ్రామ అనుబంధ గ్రామం ఎర్రోనికొటాల గ్రామంలో కొన్ని పనులు మిగిలిపోయాయన్నారు.తనను గెలిపించి అభివృద్ధి కోసం సహకరించిన ప్రజలందరికీ ఎప్పిటికి రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపివో విఠలేశ్వర్‌జీ,ఎంపిటిసి కావలి రవీందర్, మాజీ ఎంపిటిసి శేరి పెంటారెడ్డి,గ్రామ కార్యదర్శి బాలరాజు, సీనియర్ నాయకులు ఎం.మాధవరెడ్డి, ఎం. వెంకట్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి,లక్ష్మికాంత్ రెడ్డి, పెంటారెడ్డి,శంకరయ్య, మల్లేశ్, గ్రామ కమిటి అధ్యక్షులు మహేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములను అన్యాక్రాంతంపై చర్యలు తీసుకోవాలి

**కడ్తాల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలోని దేవాలయ భూముల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలని దేవాలయ భక్త బృందం, రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతున్న సర్వే నంబర్ 120,130లలో ఉన్న శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అన్నారు. ఇట్టి దేవాలయ భూమిలో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రికి రాత్రి బోర్‌వెల్స్ వేసి పలకలతో ఆక్రమించడం జరిగిందని అన్నారు. ఈ అక్రమదారుల వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. దీనిపై కడ్తాల్ తహసిల్దార్ స్పందిస్తూ వెంటనే భూమిదేవాలయ భూములను సందర్శించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తానని అన్నారు. కార్యక్రమంలో పూజారులు వెంకటేశ్వర్లు, వేణుపంతులు, రంగారెడ్డి, జిల్లా ఎంపిటిసి సంఘం, గౌరవ అధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి కమ్లిమెత్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ చైర్మన్ ఆంజనేయులు, గ్రామపెద్దలు బ్రహ్మాచారి, భాస్కర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, సాయిరెడ్డి, హన్మనాయక్, శేఖర్‌రెడ్డి, బిక్కునాయక్, రవిందర్‌రెడ్డి, సోమయ్య, క్యామ రాజేష్, అశోక్‌రెడ్డి, తరుణ్, జగదీష్‌గౌడ్, పాండు, సేవ్యా, సక్రు తదితరులు పాల్గొన్నారు.





దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్,కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్

## 5 వార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యం

**కీసర,ఫిబ్రవరి,ప్రభాతవార్తః** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డును అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు.సోమవారం మున్సిపల్ నిధులు 7 లక్షలతో పోచమ్మ కాలనీలో భూగర్భ మురికి కాలువ,శ్యాం సింగ్ కాలనీలో 5 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 4వ వార్డులో సీసీ రోడ్డు,భూగర్భ మురికి కాలువ,6వ వార్డులో భూగర్భ మురికి కాలువ నిర్మాణం,9వ వార్డులో సీసీ రోడ్డు,భూగర్భ మురికి కాలువ నిర్మాణం చేయుటకు శంకుస్థాపన చేశారు.అనంతరం పోచమ్మ దేవాలయం ఆవరణలో దాత వెంకటేష్ కట్టించిన మిని వాటర్ ట్యాంకును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్‌ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.ఇప్పటికే మున్సిపల్‌లోని అన్ని వార్డులలో కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులను చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య, డిఈఈ చిరంజీవులు,కౌన్సిలర్లు కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, మంగళపురి వెంకటేష్,వరగంటి వెంకటేష్,గోగుల సరిత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ రమణారెడ్డి బిజెపిలో చేరిక

**చేవెళ్ల ఫిబ్రవరి 12,ప్రభాతవార్త** ఈ నెల 15న చేవెళ్ల మండల పరషత్ అద్యక్షురాలు మల్గారి విజయలక్ష్మీ రమణారెడ్డి బిజెపిలో చేరేందుకు ముహుర్తం ఖరారు చేసుకున్నారు. ఈ నెల 15న చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్‌లో బిజెపి చేరికల కమిటి రాష్ట్ర అద్యక్షుడు ఈటేల రాజేందర్ సమక్ష్యంలో బిఆర్ఎస్‌కు రాజనీనామా చేసిన బిజెపిలో చేరుతన్నానని చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మీ రమణారెడ్డి తెలిపారు. బిఆర్ఎస్‌లో పనిచేసిన వారికి సరైన గుర్తింపు లేదని, పార్టీ కోసం పనిచేసిన నాయకులను పట్టించుకోవడం లేదని, చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య ఒంటెద్దు పోకడల వలనే పార్టీని వీడుతున్నట్లు తెలిపారు.చేవెళ్ల మండలంలోని పలువురు నాయ కులు, కార్యకర్తలు బిజెపిలో చేరేందుకు కలిసి రావాలన్నారు.

## ఘనంగా మార్కండేయ స్వామి జయంతి వేడుకలు



మార్కండేయ స్వామి నివాళులర్పిస్తున్న దృశ్యం

**శంషాబాద్ ఫిబ్రవరి12,ప్రభాతవార్త :** శంషాబాద్ పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కులదైవం శ్రీ మార్కండేయ స్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.శంషాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిపాటీ పాండు అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పరమశివుడి అనుగ్రహంతో మార్కండేయ స్వామి ఆశీస్సులతో పద్మాశాలి సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని మార్కండేయ స్వామి స్ఫూర్తిగా తీసుకొని పద్మశాలిలు మరింత చురుకుగా వ్యవహరించాలని పులిపాటీ పాండు సూచించారు.సంఘం నాయకులు కాశి గారి ఆంజనేయులు,వర్కల శ్రీరాములు,బోడు మనోహర్,పుట్ట వీరేశం,పాపనీ వెంకటేష్,మారేపల్లి సత్యం,నాగేష్,పుంజాల మహేష్ కుమార్, పులిపాటి బాలరాజ్,నారని వెంకటేష్,పులిపాటి రవి, విజయ్,వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## నైతికతకు పెద్దపీట వేయాలి

### -రిటైర్డ్ ఐపిఎస్ అధికారి అనిల్ స్వరూప్



మాట్లాడుతున్న రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అనిల్ స్వరూప్

**శంషాబాద్ ఫిబ్రవరి12,ప్రభాతవార్త :** ఐఏఎస్,ఐపిఎస్,ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ లాంటి వివిధ అఖిలాభారత సర్వీసులలో ఉండే అధికారులను నైతికతకు బద్ధులై ఉండాలని ప్రజాప్రయోజనాలే పరమావదీగా పనిచేసి దేశానికి అత్యున్నత సేవలు అందించాలని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అనిల్ స్వరూప్ సూచించారు.శంషాబాద్ పట్టణంలోని కృష్ణ ప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఎఎస్ అకాడమీలో సోమవారం జరిగిన రెండురోజుల కాలేఈజ ఫెస్ట్‌కు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. దైనందిన ఉద్యోగ జీవితంలో ఉన్నతాధికారులకు అనేక సందిగ్ధతలు ఎదురవుతాయని,అలాంటి సందర్భల్లో ప్రజలకు ఏది అత్యున్నత ప్రయోజనం కలిగిస్తుందో ఆ నిర్ణయాన్ని మాత్రమే తీసుకోవాలని సూచించారు.ఉన్నత స్థానంలో ఉన్నప్పుడు రాజకీయపరమైన ఒత్తిళ్ల కూడా చాలా ఎదురవుతుంటాయని వాటిని సమర్థంగా ఎదుర్కొవ డంలోనే అధికారులు చాకచక్యం అంతా నిరూపితం అవుతుందని అనిల్ స్వరూప్ పేర్కొన్నారు.అకాడమీ వ్యవస్థాపక చైర్మన్ కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ...2003లో స్థాపించిన తమ అకాడమీ ఇప్పుడు క్రమంగా న్యూఢిల్లీ ,అశోక్ నగర్,ఆర్టిసి క్రాస్ రోడ్డు శంషాబాద్ లాంటి వివిధ శాలకు విస్తరించిందని ఈనెల 21 ఏళ్ల ప్రస్థానంలో ఇపట్పివరకు సుమారు లక్ష మందికి పైగా విద్యార్థులను తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు.

## అశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం : ఎమ్మెల్యే



**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 12,(ప్రభాతవార్త):** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశిచంద్‌రెడ్డిని ఆశిర్వందించి గెలిపిస్తే జిల్లాను అభివృద్ధి చేసి చూపిస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర, గుర్రంపల్లి, ఇంద్రానగర్, చౌదరిగూడ గ్రామాల్లో పాలమురు న్యాయయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజి జడ్పిటీసి శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపిపి యాదమ్మ, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యానారాయణరెడ్డి, ఎంపిటిసి రజిత, బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వెంకట్‌రాములు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు. కృష్ణారెడ్డి, ఎజాజ్‌ఆలీ, యాదయ్య, నర్సింహులుపాల్గొన్నారు.



శివారెడ్డిగూడలో గృహలక్ష్మి అర్హులకు విచారలో పాల్గొన్న కౌన్సిలర్ అనురాధ

## గృహజ్యోతి అర్హుల ఎంపికకు పత్రాల పరిశీలన

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకానికి సంబంధించి అర్హుల ఎంపికకు ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో అధికారులు పత్రాలను పరిశీలిస్తున్నారు. ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాల్లో స్థానిక కౌన్సిలర్ల సమక్షంలో ధరఖాస్తు చేసుకున్న ప్రజల ఆధార్, రేషన్ కార్డు, విద్యుత్ బిల్లులను పరిశీలిస్తున్నారు. నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్‌ను వినియోగించే ప్రజలకు కన్జూమర్, ఆధార్ నంబర్లను అనుసంధానం చేసి అర్హులను ఎంపిక చేసేందుకు పరిశీలన చేస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 5వ వార్డులోని శివారెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో స్థానిక కౌన్సిలర్ కొమ్మిడి అనురాధ పాల్గొని అనుసంధాన ప్రక్రియను పరిశీలించి మాట్లాడుతూ వినియోగదారులు తమ ఆధార్, కరెంట్ బిల్లు, రేషనకార్డు తీసుకువచ్చి అధికారులకు అందజేస్తే విచారణ జరిపి గృహజ్యోతి పథకానికి ఎంపిక చేస్తారని ఈఅవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈ సతీష్ కుమార్, 5వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పొత్కని మల్లికార్జున్‌రాజు, ఉపాధ్యక్షులు సాయిగౌడ్, ప్రధానకార్యదర్శి సతీష్, నాయకులు పొట్లచెరువు శరత్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కలు, కోతలు బెడదను నిర్మూలించాలి



ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎంపిఓ నందకిషోర్‌లకు వినతిపత్ర ం అందజేస్తున్న ఎదులాబాద్ బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త):** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో కోతులు, కుక్కల బెడద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆగ్రామ బిజెపి నాయకులు సోమవారం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, ఎంపిఓ-గ్రామప్రత్యేక అధికారి బి.నందకిషోర్‌లకు వినతి పత్ర ం అందజేశారు. గ్రామంలో గత కొంతకాలంగా కోతులు, ఊరకుక్కల స ంఖ్య పెరిగిపోయి ప్రజలకు ఇబ్బందులు కల్గజేస్తున్నాయని తెలిపారు. ఇళ్ల మధ్య గుంపులు, గుంపులుగా తిరుగుతూ ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్నాయని కోతులు, కుక్కల గాయాలతో పిల్లలు, మహిళలు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. వచ్చే వేసవి కాలంలో సమస్య ఇంకా పెరిగే ఆస్కారముందని గ్రామంలో ప్రజలు ఇండ్లు విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి కోతులు, కుక్కల సమస్యను పరిష్కరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. మండల బిజెపి ప్రధానకార్యదర్శి శ్రీశైలం, గ్రామ అధ్యక్షులు ఎ.కుమారస్వామి తదితరులు ఎంపిపి, ఎంపిఓలను కలిసి వినతి అందజేశారు.

## ఇడబ్ల్యుఎస్‌కాలనీలో సమస్యలు పరిష్కరించాలి



జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణిలో వినతిపత్ర ం అందజేసిన ఇడబ్ల్యుఎస్‌కాలనీ నాయకులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త):** ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆకాలనీ నాయకులు సోమవారం జిల్లా అధికారికి వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ కార్యదర్శి పి.శశిధరన్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు వెళ్లి అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఘట్‌కేసర్ సర్వేనంబర్ 132లోని 18-13 ఎకరాలలో జలగం వెంగళరావు ముఖ్యమంత్రి ఉన్న సమయంలో 469 కుటుంబాలకు 1975 సంవత్సరంలో పట్టాలు ఇచ్చారని తెలిపారు. 4 దశల్లో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా పట్టాలు తీసుకొని ఇండ్లు నిర్మించి ఇచ్చారని తెలిపారు. ఇళ్లపై అధికారులు ఇచ్చిన ఋణాలకు సంబంధించిన వాయిదాలను చెల్లించగా కొంత మంది ఓటిఎస్ కింద డబ్బులు చెల్లించగా వారికి పట్టాసర్టిఫికేట్, క్లీయరెన్స్ పత్రాలు ఇచ్చారని తెలిపారు. ఇంకా 90 శాతం మందికి ఋణాల డబ్బులు చెల్లించినప్పటికి ఎన్ఓసీలు జారీ చేయలేదని, వీకర్‌సెక్షన్ ఇండ్ల బకాయిలను ప్రభుత్వం మాఫీ చేసిందని తెలిపారు. జిఓ 58, జిఓ 118 ద్వారా ఇతర ఏమైనా క్రమబద్దీకరణకు అవకాశాలు ఉంటే మేము డీడ్ చేసుకోవడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓ, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, నాయకులు ముల్లి జంగయ్యయాదవ్, మన్నె సత్తిరెడ్డిలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీమార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు

**తాండూరు, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త :** తాండూరులో శ్రీ శివ భక్త మా ర్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని కొడంగల్ రోడ్డు మార్గంలో ఉన్న మార్కండేయ స్వామి దేవాలయంలో సోమవారం అంగరంగ వైభవంగా వేడుకలు జరిగాయి. జయంతి ఉత్సవాలలో భాగంగా ఉదయం స్వామివారి అభిషేకం అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు లలిత సహస్రనామ పారాయణం గావించారు. కార్యక్రమంలో భాగంగా స్వామివారి పల్లకి సేవ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పద్మశాలి సమాజం సభ్యులు, కాలనీవాసులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.





చౌదరిగూడలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

## ప్రభుత్వభూమిలో అక్రమ నిర్మాణం కూల్చివేత

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త:** అనుమతి లేని నిర్మాణాలపై కఠిన చర్యలు చేపడుతున్నామని చౌదరిగూడ పంచాయతీ కార్యదర్శి శశికుమార్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని సర్వేనంబర్ 869లోని ప్రభుత్వభూమిలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వభూమిలో అక్రమ కట్టడాలపై ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తెలియజేసి గ్రామకార్యదర్శి శశికుమార్‌కు చర్యలు తీసుకోవాలని సూచించారు. చౌదరిగూడ ప్రభుత్వభూమి సర్వేనంబర్ 869లోని ఇడబ్ల్యుఎస్‌కాలనీలో గతంలో ఇచ్చిన పట్టాలు ఉన్నాయని అక్రమంగా కొందరు మాజీ ప్రజాప్రతినిధుల సహకారంతో ఇక్కడ గ్రామపంచాయతీ నుంచి ఏలాంటి అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో డిఆర్‌డిఓ-గ్రామప్రత్యేకాధికారిణి పద్మజారాణి ఆదేశాల మేరకు కట్టడాలను కార్యదర్శి శశికుమార్ సిబ్బంది చేత జేసీబీతో కూల్చివేయించారు. పంచాయతీ పరిధిలో హెచ్ఎండిఏ, జీపీల నుంచి ఏలాంటి అనుమతి లేకుండా నిర్మాణాలు చేయడం, జిప్లస్ టుకు అనుమతి పొంది అదనంగా మరోక అంతస్తు,పెంట్‌హౌస్‌లను నిర్మాణంచేస్తే విచారణ జరిపి కూల్చివేస్తామని స్పష్టం చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

### ఇద్దరు అరెస్ట్.. కారు సీజ్



ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలను పరిశీలిస్తున్న అడిషనల్ డిసిపి ప్రసాదరావు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ కమీషనర్ ఆదేశాల మేరకు ఘట్‌కేసర్ సమీపంలోని ఔటర్‌రింగ్ రోడ్ ఎగ్జిట్ వద్ద ఘట్‌కేసర్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తెల్లవారుజామున 4:30 గంటలకు పోలీసులు వాహనాలను నిలిపివేస్తుండగా ఒక కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా ఆపకుండా తప్పించుకునే ప్రయత్నం చేశాడు. దీంతో పోలీసులు కారు (ఏపీ10బిబి4749)ను వెంటనే ఆపి తనిఖీ చేయగా అందులో మద్యం కాటన్లు ఉండటంతో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని మద్యంను తనిఖీ చేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా మద్యం సీసాలను తరలించినట్లు విచారణలో పోలీసులు నిర్ధారించారు. 84 బాటిళ్లు సిగ్నేచర్ (750ఎంఎల్), 12 రాయల్‌స్టాగ్ (750ఎంఎల్), 96 ఆఫీసర్ చాయిస్ (90ఎంఎల్)లను స్వాధీనం చేసుకున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం కోలాపూర్ నుంచి అక్రమంగా కారులో మద్యం తరలించిన ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ లక్ష రుపాయలు ఉంటుందని, కారును సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. వరంగల్ జిల్లా రామన్నపేట్‌కు చెందిన బారుపాటి జగన్‌మోహన్ (51), వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన మేరెడ్డి ప్రశా ంత్‌రెడ్డి(28)లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మల్కాజ్‌గిరి అదనపు డీసీపీ ప్రసాదరావు, ఉప్పల్ మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ మంజులతో పాటు ఘట్‌కేసర్ పోలీసులు తనిఖీల్లో పాల్గొన్నారు.

## ఘనంగా మార్కేండేయ జయంతి



మార్కొండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పద్మశాలి సంఘం సభ్యులు

**మేడ్చల్, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త :** మార్కొండేయ పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో మేడ్చల్‌లో మార్కొండేయ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం పట్టణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు రుద్ర జనార్ధన్, కవి రాజు, సురేందర్, అనిల్, భాస్కర్, రాజశేఖర్, నారా నాగేష్, బిట్టు, మహేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ ఎంపిడిఓ బదిలీ.. పదవి వీడ్కోలు సమావేశం



ఎంపిడిఓ పద్మావతిని సన్మానించిన ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు

**మేడ్చల్, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త :** మేడ్చల్ ఎంపిడిఓ పద్మావతి బదిలీ కావడంతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పదవి వీడుకోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓను ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి ఆధ్వర్యంలో పలువురు శాలువాతో సన్మానించారు. ఆమె చేసిన సేవలు, అభివృద్ధి పనుల కోసం పడి కృషిని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వెంకటేష్, ఎంపిటిసి సభ్యులు ప్రకాష్, రఘు, కుమార్, ఆశ సుల్తానా, తహసీల్దార్ శైలజ, పిఎసిఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, ఎంపిఓ రవి, ఏఓ అర్చన, మాజీ సర్పంచ్‌లు రాజమల్లారెడ్డి, సురేందర్ ముదిరాజ్, లక్ష్మీ సంజీవ, గీత భాగ్యరెడ్డి, కరుణాకర్, గణేష్, గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు మేడ్చల్ మండల మహిళా అధ్యక్షురాలిగా వసంత

**మేడ్చల్, ఫిబ్రవరి 12, (ప్రభాతవార్త :** మేడ్చల్ మండల మున్నూరు కాపు మహిళా అధ్యక్షురాలుగా తోట వసంత ఎంపిక అయ్యింది, మేడ్చల్‌లో సోమవారం మున్నూరు కాపు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మహిళా సంఘాన్ని ఎన్నుకున్నారు. మండల మహిళా అధ్యక్షురాలిగా వసంతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యాచారంలో గృహజ్యోతి పథకం దరఖాస్తులు స్వీకరణ

**యాచారం ఫిబ్రవరి12,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మాల్‌లో గృహజ్యోతి పథకం అమలులో భాగంగా డిఈ యాదగిరి, ఇబ్రహీంపట్నం ఎఈ సందీప్ కుమార్ ,యాచారం ఎఈ ఆధ్వర్యంలో మాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన దరఖాస్తు రసీదు,ఆధార్,రేషన్ కార్డు,కరెంట్ మీటర్ నెంబర్లు కంప్యూటరీకరణ చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టు శ్రీనివాస్,రమేష్,గ్రామస్థులు పాల్గొన్నారు.



ప్రజల నుండి గృహజ్యోతి దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం



రేషన్‌బియ్యం తరలిస్తున్న ఆటోను పట్టుకున్న పోలీసులు

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం బురాన్‌పూర్ గ్రామం సమీపంలో అక్రమంగా రేషన్ బియ్యంను తరలిస్తున్న ఆటోను పట్టుకోవడం జరిగిందని ఎస్ఐ రాహుఫ్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి 9గంటల సమయంలో బురాన్‌పూర్ గ్రామ శివారులో అక్రమంగా ఒక ఆటోలో రేషన్‌బియ్యం తరలి స్తున్నట్లు తమకు సమాచారం రావడంతో అక్కడికి పోలీస్ సిబ్బంది చేరుకొని ఆటో,డ్రైవర్ సిరిగిరిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.ఆటోను అక్కడి పోలీస్ స్టేషన్‌కు తర లించడం జరిగిందని,ఆటోలో 5క్వింటాళ్ల రేషన్‌బియ్యం ఉన్నట్లు ఆయన తెలిపారు.టీఎస్ 02 యూడి 9829 అనే నంబర్ గల ఆటోతోపాటు బియ్యంను సివిల్‌సప్లయ్ అధికారుల కు అప్పగించడం జరిగిందన్నారు.

**సిఈఐఆర్ ద్వార మొబైల్‌ఫోన్ గుర్తింపు**

సిఈఐఆర్ ద్వార దొంగతనం జరిగిన మొబైల్‌ఫోన్‌ను గుర్తించి రికవరీ చేయడం జరిగిందని ఎస్ఐ రాహుఫ్ తెలిపారు.బొంరాస్‌పేట్ మండల కేంద్రంకు చెందిన చిన్న కేశవులు అనే వ్యక్తి తన మొబైల్‌ఫోన్ దొంగిలించబడిందని పోలీస్‌లకు కంప్లైట్ చేయడం జరిగిందని కంప్లైట్ అధారంగా ఫోన్‌ను గుర్తించి సోమవారం అందించడం జరిగిందని అయన తెలిపారు.

## ఎల్లమ్మ బ్రహ్మోత్సవ టెంకాయలు అమ్మకం బహిరంగ వేలం

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త :** దుద్యాల్ మండలం పోలేపల్లి ఎల్లమ్మ దేవస్థానం అధ్వర్యంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా టెంకాయలు అమ్ముకునేందుకు బహిరంగ వేల ము నిర్వహించడం జరుగుతుందని మేనేజర్ రాజేందర్‌రెడ్డి తెలిపారు.ఫిబ్రవరి 17వ తేది ఉదయం 11.30ని,, లకు దేవస్థానం కార్యలయంలో బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని అసక్తి ఉన్నవారు నిర్ణయించిన డిపాజిట్‌ను వేలము పాటకు ఒకగంట ముందుగా చెల్లించి వేలములో పాల్గోనవచ్చని వారు తెలిపారు.ఫిబ్రవరి 29 నుండి 15మార్చివరకు టెంకాయలు అమ్ముకోవడం కోసం 80వేలు,ఒక సంవత్సరం కోసం 90వేల రూపాయాలు డిపాజిట్ చేయాలని అన్నారు.

## భారత రాజ్యాంగాన్ని మార్చే అధికారం ఎవరికి లేదు

### పంచాయతీ చైర్మన్ మాసాని రమేష్



సమావేశంలో మాట్లాడుతున్నా పంచాయతీ చైర్మన్ మాసాని రమేష్

**బంట్వారం,ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త) :** భారత రాజ్యాంగం ఎంతో మహత్తరమైనదని, దీన్ని మార్చే అధికారం ఎవరికి లేదని కుంచవరం గ్రామపంచాయతీ చైర్మన్ మాసాని రమేష్ పేర్కొన్నారు. సోమవారం మండల సరిహద్దులోని కుంచారం గ్రామంలో 'భారత రాజ్యాంగ సంరక్షణ మేళా'న ు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగా పీఠిక రథాన్ని గ్రామంలో ప్రదర్శిస్తు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం రాజ్యాంగ సంరక్షణ మేళాన ు నిర్వహించడం ఎంతో శుభ పరిణామని, ఇలాంటి కార్యక్రమాన్ని ప్రతి రాష్ట్రాల్లో నిర్వహించాల్సిన అవసరం నేడు ఎంతైన ఉందన్నారు. అయితే నేడు ఈ దేశంలో కొందరు భారత రాజ్యాంగాన్ని ఎలాగైనా మార్చాలని కలలుగంటున్నారని, అది ఎన్నటికి సాధ్యపడదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 540 స్థానాల ు గెలిచిన రాజ్యాంగ మార్చే అవకాశం లేదని అంత దృఢమైన రాజ్యాంగం మనదని తెలియజేశారు. అనంతరం రాజ్యాంగ పీఠిక రాజ్యాంగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన వారికి ప్రశంసా పత్రాల ు అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సుమలత, నోడల్ అధికారి ప్రకాష్ జాదవ్, ఎస్‌డబ్ల్యుఓ ప్రబులింగ్, ఎస్ఐ ప్రభాకర్ పటేల్, వైద్యాధికారి బాలాజీ పాటీల్, వివిద పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లింగప్ప ప్రభురాజ్, గోపాల్ యంపల్లి పిడిఓ దశరథ్, ఆయా పార్టీలకు చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు కొండం సంజీవ్, రఘువీర్, కుమ్మరి నర్సిములు, అంతప్ప, అంజనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

### -సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్సచంద్రయ్య



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా నాయకులు

**కొడంగల్,ఫిబ్రవరి 12ప్రభాతవార్త** ఈనెల 16న నిర్వహిస్తున్న దేశవాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య పిలుపునిచ్చారు.సోమవారం కొడంగల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో సీఐటీయూ అధ్వర్యంలో మిషన్ భగీరథ కార్మికులతో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ,బుస్స చంద్రయ్యలు మాట్లాడుతు మిషన్ భగీరథలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తు రూ.26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే కార్మికులు,కర్షకులకు వ్యవసాయ కూలీలకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,అలాగే స్వామినాథన్ కమీషన్ ఇంప్లిమెంట్ చేయాలని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా అనేక రంగాల కార్మికులందరూ ఉద్యోగస్తులు,నిరుద్యోగులు,మేధావులు,అందరూ ఈనెల 16న జరిగే సమ్మెకు మద్దతు తెలుపాలని కోరారు.అనంతరం మిషన్ భగీరథ కార్మికులు మిషన్ భగీరథ కార్యాలయంలో ఏఈ యాదయ్యకు సమ్మె నోటీసు అందించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు రాజు,మోహన్, సాయిలు,గోపాల్, కిషన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 16న గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలి

### -సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్

**బంట్వారం,ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త) :** వ్యవసాయ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంభిస్తోన్న బిజెపి ప్రభుత్వంనికి వ్యతిరేకంగా, ఈనెల 16న గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చెయ్యాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ పేర్కొన్నారు. సోమవారం బంట్వారం మండలంలోని తొరుమామిడి గ్రామలో 'గ్రామీణ భారత్ బంద్' సమ్మె పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ బిజెపి ప్రభుత్వం అ నుసరిస్తున్న కార్మిక కర్షక వ్యవసాయ వ్యతిరేక విధానాలన ు నిరసిస్తూ అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చెయ్యాలి కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, రైతు సంఘం మండల అధ్యక్షుడు మంత్రి లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ నర్సింలు, యేసయ్య ఏసెబ్ స్వామిదస్, జనార్ధన్, రాంచెద్రి, మాణయ్యా, పద్మమ్మ, రత్నప్ప, అబ్బాస్, మన్సన్ తదితరులు పాల్గొన్నారు.

**ఫిట్‌నెస్‌తో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలి : హేమ**

మీరు రోజువారి ఆహారంలో ఆరోగ్య ప్రమాదాలు దాగి ఉన్నాయని సింప్లినామ్ థారేస్‌లలో బ్రాండ్ మార్కెటింగ్ హెడ్ హేమఎల్ అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డయాబెటిస్ క్యాపిటల్ ఆఫ్ ది వరల్డ్‌గా పిలువబడే దేశంలో దాదాపు 80 మిలియన్ల మంది మధుమేహంతో బాధపడుతున్నారన్నారు. వారి సంఖ్య 2045 నాటికి 135 మిలియన్లకు చేరుకుంటుందన్నారు. ప్రతి సంవత్సరం పెరుగుతున్న గుండె పోటు రేటు,75శాతం కంటే ఎక్కువ ఆహారపు అలవాట్లు భారతదేశ జనాభాలో చలా మంది కష్టమర్లు తమ ఫిట్‌నెస్ లక్ష్యాలను పూర్తి చేసే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకో వాల్సిన అవసరాన్ని గుర్తిస్తున్నారని ఆరోగ్య కరమైన ఆహారాన్ని తీసుకోవాలని ఉద్ఘాటించారు.



హకీంపేట్‌లోని స్పోర్ట్సు స్కూల్‌లో జిల్లా అథ్లెటిక్స్ టీమ్ విద్యార్థులు (క్రీడాకారులు) దృశ్యం

## జాతీయ స్థాయి పోటీలకు వెళుతున్న మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ టీమ్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

జాతీయ స్థాయిలో జరిగే అథ్లెటిక్స్ పోటీలకు మేడ్చల్ జిల్లా అథ్లెటిక్ టీమ్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన మేడ్చల్ జిల్లా అథ్లెటిక్ టీమ్ విద్యార్థులకు కిట్సును తెలంగాణ అసోసియేషన్ ప్రసిడెంట్ స్టాండ్లీ జోన్స్ క్రీడాకారులకు అందజేశారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న హకీంపేట్ స్పోర్ట్సు స్కూల్‌లో జిల్లా అథ్లెటిక్స్ టీమ్‌కు కిట్స్‌ను ఆయన అందజేశారు. మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో 19వ జూనియర్ అథ్లెటిక్స్ టోర్నమెంట్స్‌కు వెళుతున్న క్రీడాకారులకు కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగ స్టాండ్లీ జోన్స్ మాట్లాడుతూ అహ్మదాబాద్‌లో 19వ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా నుంచి క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. క్రీడాకారులు జిల్లాకు, రాష్ట్రానికి మంచి గుర్తింపును తీసుకరావాలని ఆయన క్రీడాకారులకు సూచించారు. క్రీడాకారులుగ ఎదగటానికి గ్రామీన స్థాయి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. క్రీడాకారులు తమ తమ కోచ్‌ల ఆధ్వర్యంలో ఉత్తమ శిక్షణ పొంది ఉజ్వల భవిష్యత్తుకు మార్గాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మేడ్చల్ జిల్లా నుంచి ఎంపికైన 13మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుంచి ఉత్తమ ప్రతిభతో ఎంపిక కావటం జరిగిందని ఆర్గనైజర్ కూరపాటి రాజశేఖర్ పేర్కొన్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి 18వరకు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగే మెగా ఈవెంట్స్‌లో మన మేడ్చల్ విద్యార్థులు పాల్గొనటం అభినందనీయమన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ఎంపికైన టీమ్‌కు కోచ్ శ్వేత, మేనేజర్‌గా ఓ అశోక్‌కుమార్‌లు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు అశోక్ కుమార్, దయాల్, శేఖర్, వరలక్ష్మిసురేందర్, గోపాల్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీశివ భక్త మార్కొండేయస్వామి ఘనంగా జయంతి వేడుకలు



శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట వద్ద ఉన్న శ్రీశివ భక్త మార్కొండేయ ఆలయంలో జరిగిన పూజలు,పాల్గొన్న భక్తజనం దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

శ్రీశ్రీ శివభక్త మార్కొండేయస్వామి జయంతి సందర్భంగ శామీర్‌పేట పెద్ద చెరువు ప్రాంగణం వద్ద గల శ్రీభక్త మార్కండేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద గల శ్రీశివభక్త మార్కండేయస్వామి ఆలయం వద్ద శ్రీస్వామి వారి జయంతి వేడుకలు శామీర్‌పేట పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగ జరిగాయి. శ్రీశివభక్త మార్కండేయ జయంతి వేడుకల సందర్భంగ భక్తులు, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొనటం జరిగింది. ఉదయం 8.30గంటల నుంచి శ్రీస్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రారంభమైనాయి. శివ భక్త మార్కండేయస్వామికి అర్చన, మహామంగళ హారితి నిర్వహించి భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించటం జరిగింది. ఆ తరువాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటంతో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ పూజల సందర్భంగ శామీ ర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలా లయ్య, శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, పద్మశాలి సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎంపిడివో విజయలక్ష్మికి ఘన వీడ్కోలు



ఎంపిడివోను సన్మానిస్తున్న ఎంపిపి,ఎంపివో ,సూపరిడెంట్ సెక్రటరీలు మండల కార్యాలయ సిబ్బంది

**యాచారం ఫిబ్రవరి12,ప్రభాతవార్త :** యాచారం మండలంలో అతి తక్కువ కాలంలో మండల అభివృద్ధి అధికారిగా విజయలక్ష్మీ సేవలందించి బదిలీపై వెళ్తున్న అమేకు యాచారం ఎంపిపి సుకన్య భాష,ఎంపివో ఉమారాణి,సూపరిండెంట్ శైలజ,సీనియర్ అసిస్టెంట్ మహేందర్ రెడ్డి,మండల కార్యాలయ సిబ్బంది,గ్రామపంచాయతీ సెక్రటరీలు కలిసి సోమవారం ఘనంగా సన్మానించారు.గతంలో పనిచేసిన ఎంపిడివో ఎంపిపిల మధ్య సమన్వయ లోపం ఉండేది విజయలక్ష్మీ వచ్చిన తర్వాత సమన్వయంతో సమిష్టిగా సమగ్ర అభివృద్ధికి కృషి చేసిందని స్థానికులు అధికారులు పేర్కొంటున్నారు.ఎంపిడివో విజయలక్ష్మీ తనదైన శైలిలో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అనునిత్యం విధి నిర్వహణలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజలకు అధికారులకు మధ్య సమన్వయం పరుస్తూ ఎన్నో అభివృద్ధి పనులకు కృషి చేశారు.

## అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి

**కొడంగల్,ఫిబ్రవరి 12ప్రభాతవార్త** అమ్మాయిలు మనోస్థైర్యంతో అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని పాప్ సింగర్ స్మిత అన్నారు. కొడంగల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులతో అమె మాట ముచ్చట కార్యక్రమాన్ని నిర్వహించారు.హరివిల్లు ఫౌండేషన్ సౌజన్యంతో అల్లై ఫౌండేషన్ విద్యార్థులకు భరోసాగా ఉంటామని తెలిపారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి రామ్‌రెడ్డి మాట్లాడుతు పాప్ సింగర్ స్మిత పాఠశాల విద్యార్థులకు ప్రేరణ కలిగించేలా మంచి సందేశాన్ని ఇచ్చారని,హరివిల్లు ఫౌండేషన్‌తో కలిసి వికారాబాద్ జిల్లాలో 130 మంది విద్యార్థులకు గతంలో ట్యాబ్‌లు అందించారని,భవిష్యత్తులో మరింత ఎక్కువ సేవా కార్యక్రమాలు ఈ ప్రాంతంలో నిర్వహించాలని,అలాగే పాఠశాల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. హరివిల్లు ఫౌండేషన్ ఫౌండర్ మురారి,హరివిల్లు ఫౌం డేషన్ రాష్ట్ర సలహాదారులు చంద్రకాంత్,ప్రధాన కార్యదర్శి అనిల్, తెలంగాణా విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్,బాకారం చంద్రశేఖర్, జిల్లా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్,అనిల్‌కుమార్,గౌరారం గోపాల్,వీరేశం,విజయలక్ష్మి,అక్కి,రాధిక పాల్గొన్నారు.

